తెలుగు దినపత్రిక

ప్రభాత jayabheridaily.com

# జయభేరి

ప్రజల పక్షాన అక్షర యజ్ఞం


సంపుటి : 01
సంచిక : 107

పేజీలు : 5
వెల : 4

మల్కాజిగిరి

గురువారం, 02-11-2023


వానాకాలం
ముసిరిరాగా
నిలివు నిలువున
నీరు కాలేదా?
శీతాకాలం కోతపెట్టగ
కొరడు కట్టీ,
ఆకలేసీ
కేకలేశానే!
...శ్రీశ్రీ



## జయభేరి అక్షర తూటా



రాజకీయ రణరంగంలో
పావులుగా మారి బలేయ్యేది ప్రజలే..
వంద నోటు కో, క్వార్టర్ మందు కో,
బుక్కెడు బిర్యానీ మెతుకు కో..
నీ భుజం మీద చేయి వేసి,
నోటి మాటల వాగ్దానాలతో ఊదరగొట్టే వాడికి
ఓటు వేస్తే...
అధికారంలోకి వచ్చిన అతనే బొంద తీసి పెడతాడు.
అందుకే ఓటర...
ఆలోచించి నిర్ణయం తీసుకో...!
ఓటు అంటే నోటుకు అమ్ముడు పోయే వస్తువు కాదని
తెలుసుకో...
ఇదే... ప్రపంచ మేధావి డాక్టర్ భీమ్ రావు
అంబేద్కర్ సందిస్తున్న "జయభేరి అక్షర తూటా"

...కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

మీ మాటల తూటాలను మాకు పంపండి...
మా 'జయభేరి అక్షర తుటా' తో జతవుతుంది.
+91 9391 544 889

'జయభేరి' కౌంటర్ విత్ కడారి కామెంట్స్

... 2 లో





## బండారికి అండగా మేడ్చల్ న్యాయవాదులు

3 లో

## యువత ఆలోచన విధానం..!



2 లో



2 లో

## దేశంలో దళితబంధు పుట్టించిన

# మొగోన్ని నేనే

జయభేరి, ఖమ్మం :

దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారని ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రతిపక్షాలపై విరుచుక పడ్డారు.ఇవాళ పెడబొబ్బలు పెట్టే మూడు రంగుల జెండాలు, ఎర్రెర్ర జెండాలు, పచ్చ పచ్చ జెండాలు.. ఏం చేశారండీ. ఒక్క సారి గుండె మీద చేయి వేసుకుని ఆత్మవిమర్శ చేసుకోవాలి అని కేసీఆర్ సూచించారు. దళితులను ఓటు బ్యాంకుగా వాడుకున్నారు తప్పా వారి గురించి ఆలోచించలేదు. దళితులకు అరచేతికి బెల్లం పెడుతా.. చక్కెర, చాకెట్లు ఇస్తానని చెప్పి అప్పటికప్పుడు ఎన్నికల ముందు మురిపించారు. మోసం చేశారు. దశాబ్దాల తరబడి ఓటు బ్యాంకుగా వాడుకున్నారు. వాళ్ల నిజమైన శ్రేయస్సు గురించి ఆలోచించలేదు. వాళ్లను మనషులుగా గుర్తించలేదు అని కేసీఆర్ పేర్కొన్నారు.దళితబంధు పుట్టించిన మొగోడు ఎవరండి ఈ దేశంలో.. కేసీఆర్ అనేటోడు రాకముందు దళిత బంధు ఈ దేశంలో ఉండేనా..? అని ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రశ్నించారు. దళితబంధు పెట్టమని ఎవరన్నా అడిగారా..? ఎవడన్న ఈ మొగోళ్లు ధర్నా చేసింట్రా. దరఖాస్తు పెట్టింట్రా.. మరి ఎవడు పెట్టిండు. ఎందుకు పెట్టాము. దయచేసి ఆలోచన చేయాలి అని కేసీఆర్ ప్రజలకు సూచించారు. సత్తుపల్లి నియోజకవర్గంలో ఏర్పాటు చేసిన బీఆర్ఎస్ ప్రజా ఆశీర్వాద సభలో కేసీఆర్ పాల్గొని ప్రసంగించారు.ఊరికే అల్లాటప్పాగా ఓట్ల ముందు పెట్టలేదు అని కేసీఆర్ గుర్తు చేశారు. దళితబంధు పెట్టినప్పుడు ఎన్నికలు లేవు. నన్ను ఎవరూ అడగలేదు. అదో పెద్ద విషాదగాథ. మన దేశానికే మాయని మచ్చ. యావత్ భారత సమాజం సిగ్గుతో తలదించుకునే పరిస్థితి. 75 ఏండ్ల కింద స్వాతంత్ర్యం వస్తే నాడు దళితుల పరిస్థితి బాగా లేదు. యుగయుగాలు, తరతరాల నుంచి అణిచివేతకు, వివక్షకు గురయ్యారు. ఊరి నుంచి వెలివాడల్లో ఉన్నారు. అంటరాని వారు అని నిందలకు గురయ్యారు. మహాకవి జాషువా బాధపడి గాయపడి కావ్యాలు రాశారు. దళిత జాతి ఎందుకు అలా ఉండాలి. వాళ్లు మనషులు కారా.? మనలాగా పుట్టలేదా..? సాటి మానవులు కారా.? అని కేసీఆర్ నిలదీశారు.



## ఘనంగా వైఎస్సార్ అవార్డ్స్

జయభేరి, విజయవాడ, నవంబర్ 1:

ఈ సంవత్సరం 27 మందికి వైయస్సార్ అవార్డులతో సత్కరిస్తున్నాం.. ఇందులో నలుగురికి అచీవ్మెంట్, 23 మందికి లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డులు ప్రదానం చేస్తున్నాం.. సామాన్యులుగా ఎదిగిన అసామాన్యులకు ఇస్తున్న అవార్డులు ఇవి అని పేర్కొన్నారు ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్రెడ్డి.. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం అవతరణ దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన వైయస్సార్ అవార్డుల ప్రదానోత్సవ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రం అవతరించి ఇవాళ్టికి 67 సంవత్సరాలు.. రాష్ట్ర అవతరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని వైఎస్సార్ అవార్డులను ప్రదానం చేస్తున్నాం అన్నారు.. సమాజాన్ని ఎంతో ప్రభావితం చేస్తున్న వ్యక్తులు వీరు.. సామాన్యులుగానే ఉన్న అసామాన్యులు వీరు.. 27 మందికి అవార్డులు అందించనున్నాం.. తెలుగు సంస్కృతి, సంప్రదాయాలు, సామాజిక సేవ, వైద్యం వంటి రంగాల్లో అవార్డులకు ఎంపికైన వారంతా మన జాతి సంపదగా అభివర్ణించారు.రాష్ట్ర ప్రజలందరికీ ముందుగా రాష్ట్ర అవతరణ దినోత్సవ శుభాకాంక్షలు తెలిపిన సీఎం జగన్.. ఆంధ్రప్రదేశ్ అవతరించి నేటికి 67 సంవత్సరాలైంది.. వరుసగా ఈ రోజుకు లెక్కేసుకుంటే ఇది మూడో సంవత్సరం ఈ కార్యక్రమాన్ని మనం జరుపుకుంటున్నాం అన్నారు. మన రాష్ట్రాన్ని వివిధ రంగాల్లో దశాబ్దాలుగా సుసంపన్నం చేసిన మహనీయులను గౌరవిస్తూ వైయస్సార్ అవార్డులతో సత్కరించే ఈ సంప్రదాయం మూడు సంవత్సరాలుగా చేస్తున్నాం. మన సమాజాన్ని ఎంతగానో ప్రభావితం చేస్తూ వివిధ రంగాల్లో ఎంతగానో ఎదిగినా సామాన్యులుగా ఎదిగిన అసామాన్యులకు ఇస్తున్న అవార్డులు ఇవి అన్నారు.. ఈ సంవత్సరం

మిగతా 2 లో

## రాష్ట్రంలో అభివృద్ధి జరుగలేదా!

### కాంగ్రెస్, బీజేపి పార్టీ నేతలపై మండిపడ్డ కేటీఆర్

జయభేరి, కామారెడ్డి, నవంబర్ 1 :

తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదంటున్న కాంగ్రెస్, బీజేపి పార్టీ నేతలపై మంత్రి కేటీఆర్ మండిపడ్డారు. రాష్ట్రంలో జరిగిన అభివృద్ధి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడకముందు 55 ఏళ్లు అధికారం వెలగబెట్టిన కాంగ్రెస్ పార్టీ ఏం అభివృద్ధి చేసిందని నిలదీశారు. బుధవారం కామారెడ్డి నియోజకవర్గంలోని బిక్నూర్ మండల కేంద్రంలో పార్టీ శ్రేణులతో జరిగిన సభలో మంత్రి కేటీఆర్ ప్రసంగించారు.సభలో మంత్రి ఏమన్నారో ఆయన మాటల్లోనే.. 'కామారెడ్డిలో రోడ్లు, తాగునీళ్లు, సాగునీళ్ల గురించి షబ్బీర్ అలీ మాట్లాడుతున్నడు. అంతకుముందు 55 ఏళ్లు కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంది. ఏం అభివృద్ధి చేసింది. కేసీఆర్ సీఎం అయినంకనే తెలంగాణలో అన్ని నియోజకవర్గాలతోపాటు కామారెడ్డి అభివృద్ధి



చెందింది. రైతులకు, పేదలకు, మహిళలకు సంక్షేమ పథకాలు అందుతున్నయ్. ఇంత చేస్తున్నా ఏం అభివృద్ధి చేసింద్రని అడిగే కాంగ్రెసోనికి, బీజేపోనికి సిగ్గుండాలె. రైతుబంధును బిచ్చం అని రేవంత్ రెడ్డి ఎగతాళి చేస్తుండు. రైతులను బిచ్చగాళ్లతో పోల్చిన రేవంత్రెడ్డికి బుద్ధి చెప్పాలి. రైతు బంధుతో ప్రజాధనం వృథా అని ఉత్తమ్ కుమార్రెడ్డి అంటున్నడు. వీళ్ల

మిగతా 2 లో



## కేటీఆర్ కారు తనిఖీ

తూప్రాన్ :

పార్టీ కార్యక్రమంలో పాల్గొనేందుకు కామారెడ్డి వెళుతున్న భారత రాష్ట్ర సమితి వర్కింగ్ ప్రెసిడెంట్ కే. తారకరామారావు వాహనాన్ని పోలీసులు, ఎన్నికల సిబ్బంది తనిఖీ చేశారు. తూప్రాన్ వద్ద మంత్రి వాహనాన్ని ఆపడంతో కేటీఆర్ కారు దిగి దూరంగా నిలబడ్డారు. తన వాహన తనిఖీ పూర్తి అయ్యేవరకు వుండి తరువాత కామారెడ్డి బయలుదేరారు.

### ఆ ఇద్దరు ఏపీ ఐపీఎస్ లపై

## చర్యలు తీసుకోండి


### ప్రధాని మోదీకి ఎంపీ రఘురామ లేఖ



జయభేరి, న్యూఢిల్లీ :

ప్రధానమంత్రి నరేంద్ర మోదీకి ఎంపీ రఘురామకృష్ణరాజు లేఖ రాశారు. తనపై కస్టోడియల్ హింసకు పాల్పడిన అధికారులపై చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. తనను హింసించిన వారిలో ఇద్దరు ఐపీఎస్లు ఉన్నారని వివరించారు. పీవీ సునీల్ కుమార్, పీఎస్ఆర్ ఆంజనేయులు హింసించారని తెలిపారు. సీబీఐ లేదా ఎన్ఐఏతో దర్యాప్తు చేయించాలని ప్రధానికి రాసిన లేఖలో రఘురామ పేర్కొన్నారు. తనపై జరిగిన దాడిపై సీబీఐ, ఎన్ఐఏల దర్యాప్తుకు తగిన చర్యలు తీసుకోవాలని ప్రధానిని విజ్ఞప్తి చేశారు. పార్లమెంట్ కమిటీ ద్వారా కూడా తనపై జరిగిన దాడి పట్ల విచారణ జరిపించాలని కోరుతూ ఎంపీ రఘురామ లేఖలో పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వంపై విద్వేషపూరిత వ్యాఖ్యలు చేశారంటూ ఏపీ సీఐడీ గతంలో రఘురామను హైదరాబాద్లో అరెస్ట్ చేశారు. అక్కడి నుంచి ఏపీకి తరలించారు.. అక్కడ పోలీసు కస్టడీలో తనను హింసించినట్లు గతంలోనే ఎంపీ ఆరోపించారు. తాజాగా ఇద్దరు అధికారులపై చర్యలు తీసుకోవాలంటూ ప్రధానికి రఘురామ లేఖ రాశారు. అంతేకాదు ఎంపీ రఘురామ పలు సందర్భాల్లో ఈ అంశాన్ని ప్రస్తావించారు. తన కుమారుడు సుప్రీం కోర్టులో పిటిషన్ దాఖలు చేసిన అంశాన్ని కూడా ఈ లేఖలో రఘురామ ప్రస్తావించారు.

## కేంద్రం కనుసన్నల్లోనే విపక్ష నేతల ఫోన్ల హ్యాకింగ్



జయభేరి, న్యూఢిల్లీ, నవంబర్ 1

దేశవ్యాప్తంగా ఫోన్ల హ్యాకింగ్ వ్యవహారం మళ్లీ దుమారం రేపుతోంది. తమ ఐఫోన్లను హ్యాక్ చేస్తున్నారంటూ పలువురు విపక్ష ఎంపీలు ఆరోపిస్తున్నారు. పలువురు ప్రతిపక్ష ఎంపీలు, నేతల ఐఫోన్లకు యాపిల్ నుంచి ఒకేసారి 'హ్యాకింగ్ అలర్ట్' సందేశాలు రావడం సంచలనంగా మారింది. ఈ అంశంపై విపక్షాలు కేంద్రంలోని బీజేపీ సర్కార్ లక్ష్యంగా తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పిస్తున్నాయి.వందలాది విపక్ష నేతలకు యాపిల్ నుంచి హ్యాకింగ్ అలర్ట్ మెసేజ్లు రావడం కేంద్రం కనుసన్నల్లోనే ఇదంతా జరుగుతోందనే అనుమానాలు రేకెత్తిస్తోందని కాంగ్రెస్ నేత, మాజీ కేంద్ర మంత్రి పీ చిదంబరం అన్నారు. విపక్ష నేతలకే ఇలా ఎందుకు జరుగుతోంది..? విపక్ష నేతల ఫోన్లను హ్యాక్ చేయడానికి ఎవరికి ఆసక్తి ఉంటుందని ట్విట్టర్ వేదికగా చిదంబరం ప్రశ్నించారు. పెగాసస్ వ్యవహారం తర్వాత ఇప్పుడు అందరి అనుమానం ప్రభుత్వ ఏజెన్సీ వైపే ఉందని, ఇప్పటి వరకూ ఇది కేవలం అనుమానం మాత్రమేనని అన్నారు.ఇక నియమాలను బాహాటంగా విస్మరిస్తున్నారని, విపక్ష నేతల ఫోన్ హ్యాకింగ్కు కేంద్ర ఏజెన్సీలదే బాధ్యతని కాంగ్రెస్ నేత టీఎస్ సింగ్దేవ్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం రాజ్యాంగాన్ని ఉల్లంఘిస్తోందని, రాజ్యాంగ ఉల్లంఘన అంటే మీరు నియంతృత్వ పోకడలతో వ్యవహరిస్తున్నారని ఆయన కాషాయ పాలకులను దుయ్యబట్టారు.

## జంప్ జిలానీల తో ఎల్బీనగర్ తికమక

### జయభేరి స్పెషల్ స్టోరీ

ఎల్బీనగర్ నియోజకవర్గంలో జంపు జిలానిలో ఎంతమంది ఉన్నా కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా అడుగులు వేస్తోంది.. నిజానికి ఎల్బీనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్లోకి వలసలు వచ్చిన తిరిగి సొంత గూటిలోకి వెళుతున్న నాయకులను చూస్తే ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు... ఎందుకోసం ఆ నేత కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాడు ఎందుకోసం మళ్లీ సొంతగూటికి చేరాడు ఇప్పటికే ప్రజలకు దాదాపు అర్థమయిపోయింది. కాసుల కోసం ఇంతగా రాజకీయాన్ని వాడుకునే నేతలను చూస్తే ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది అంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు. ఇక ఎల్బీనగర్ నియోజకవర్గంలో సర్వేలు చూసుకున్న జననాడిని విన్న కాంగ్రెస్ పార్టీ విజయం గంట పదంగా చెబుతున్నాయి...

4 లో

jayabheridaily.com
ప్రభాత జయభేరి

▶▶ మొదటిపేజీ తరువాయి

# మొగోన్ని నేనే

**ప్రధాని సొంత రాష్ట్రంలో దళితులపై దాడులు..**

ఇవాళ ఉత్తర భారతదేశంలో దళితుల మీద రోజు దాడులే అని కేసీఆర్ గుర్తు చేశారు. ఉత్తరప్రదేశ్, మధ్యప్రదేశ్, బీహార్, రాజస్థాన్, ప్రధాని సొంత రాష్ట్రం గుజరాత్లో చాలా భయంకరమైన దాడులు జరుగుతున్నాయి. మహిళల మీద మానభంగాలు జరుగుతున్నాయి. ఏంది ఈ వివక్ష, ఏంది ఈ దురాగతం. ఇది ప్రజాస్వామ్య దేశమా..? అరాచకమా..? దీన్నంతనటిని క్రోడికరించి, ఆలోచించి, ఇవాళ ముఖ్యమంత్రి అయినా తర్వాత కాదు.. నేను సిద్దిపేట ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు పిడికెడు మంది కార్యకర్తలతో దళిత చైతన్య జ్యోతి అని పెట్టుకుని కొన్ని కార్యక్రమాలు చేశాం. ఈ రోజు దళితబంధుకు కూడా అదే స్ఫూర్తి అని కేసీఆర్ పేర్కొన్నారు.

**దళితుల ఓట్ల కోసం కాదు..**

మొదటి టర్మ్ తర్వాత రెండో టర్మ్లోకి వచ్చిన తర్వాత ఆదాయం మెరుగుపడ్డాక.. దళితబంధు అమలు చేశామని కేసీఆర్ తెలిపారు. మీరందరూ చూస్తున్నారు ప్రభుత్వ వైఖరి. ఎలక్షన్ మేనిఫెస్టోలో పెట్టని స్కీంలే చాలా ఉన్నాయి. పది రెట్లు చాలా ఎక్కువ చేశాం. ఎప్పటికప్పుడు ఏది అవసరమో పెట్టుకుంటూ ముందుకు పోయాం. పది ఓట్లు రావాలి.. ఈ ఎన్నిక గడవాలి.. ఈ పూట గడవాలి.. అనే కిరికిరి రాజకీయాలు చేయలేదు. ఎందుకంటే మేం తెలంగాణ తెచ్చినవాళ్లం. మాకు బాధ్యత ఉంది. నూటికి నూరు శాతం బాగు చేయాలని. చిల్లర రాజకీయ ప్రయోజనాల కోసం కాకుండా బ్రహ్మాండంగా బాగు చేయాలనే సంకల్పంతో ముందుకు వెళ్లాం. దళిత ఓట్ల కోసం చిల్లర రాజకీయలు చేసే వాళ్లం అయితే.. మొదటి టర్మ్ ఎండింగ్లో, సెకండ్ టర్మ్ ప్రారంభంలో పెట్టేవాళ్లం. మురిపించేవాళ్లం అయితే సెకండ్ టర్మ్ ఆటోమేటిక్గా, స్వాభావికంగా గెలిచిన తర్వాత దళిత వర్గాల గురించి ఏదైనా మొదలుపెట్టాలని దళితబంధు మొదలుపెట్టామని కేసీఆర్ స్పష్టం చేశారు.

**సత్తుపల్లి ప్రజలు ఆలోచన శక్తి ఉన్న ప్రజలు..**

సత్తుపల్లి చైతన్యం ఉన్నటువంటి ప్రాంతం అని కేసీఆర్ ప్రశంసించారు. ఆలోచన శక్తి ఉన్న ప్రజలు. మీతో ఒకటే మాట మనవి చేస్తున్నా.. ఎన్నికలు వస్తాయి, పోతాయి. పుయ్య మల్లయ్య గెలుస్తనే ఉంటరు. అది పెద్ద విషయం కానే కాదు. ఎవరు కాదన్నా అవున్నన్నా ఎవరో ఒకరు గెలుస్తరు. ఆలోచన చేయాలి. ఎన్నికల్లో పోటీ చేసే వ్యక్తులను కూడా చూడాలి. వారి చరిత్ర తెలుసుకోవాలి. వీరిని గెలిపించడం ద్వారా రాష్ట్రంలో ప్రభుత్వం ఏర్పడుతుంది. వీరి వెనుకాల ఉన్న పార్టీ చరిత్ర, దృక్పథం ప్రజల గురించి ఏం ఆలోచిస్తుందో తెలుసుకోవాలి. ఎవరో చెప్పారని ఓటు వేయడం కాదు. కులం వాడు నిలబడ్డాడని ఓటు వేయకూడదు. సొంత విచక్షణతో నిజనిజాల గురించి నిలబడి ఆలోచించి ఓటు వేయరో అప్పటి వరకు ప్రజాస్వామ్య పరిణితి రాదు. అలా ఆలోచించి ఓటు వేసిన దేశాల్లో బ్రహ్మాండమైన ఫలితాలు వస్తున్నాయి. ఆ చైతన్యం మన దేశంలో కూడా రావాలి అని కేసీఆర్ పిలుపునిచ్చారు.

# ఘనంగా వైఎస్సార్ అవార్డ్స్

27 మందికి వైయస్సార్ అవార్డులతో సత్కరిస్తున్నాం. ఇందులో నలుగురికి అచీవ్మెంట్, 23 మందికి లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డులు ఉన్నాయన్నారు.. తెలుగు తనానికి, తెలుగు మాటకు, తెలుగు వాడి గుండె ధైర్యానికి మన పల్లెలు, మన పేదలు, మన రైతుల మీద మమకారానికి, మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలువెత్తు రూపం డాక్టర్ వైయస్సార్ పేరిట రాష్ట్ర ప్రభుత్వం అత్యున్నత అవార్డులు ప్రదానం చేస్తున్నాం అని తెలిపారు.వైఎస్సార్ హయాంలో వ్యవసాయం, విద్య, వైద్యం, గృహ నిర్మాణం ఇలా ఏ రంగాన్ని తీసుకన్నా అంతకు ముందున్న చరిత్ర గతిని మారుస్తూ ఎన్నో ముందడుగులు పడిన పరిస్థితులు మనమంతా చూసినవే అన్నారు సీఎం జగన్.. ఇలాంటి రంగాల్లోనే మన వ్యవసాయానికి, మన చేనేతకు, మన తప్పెటగూళ్లకు, మన జానపదానికి, మన రంగస్థలానికి, మన అభ్యుదయ వాదానికి, హేతు వాదానికి సాటి మనుషులకు చేస్తున్న సేవలకు ఇలా పలు రంగాల్లో విశిష్ట సేవలందిస్తున్న గొప్ప వ్యక్తులకు ఈ ఏడాది అవార్డుల్లో చోటు దక్కిందన్నారు.. వారి జీవితాన్ని అర్పించిన వారు మన హెరిటేజ్ను తమ భుజాల మీద మోసిన వారు.. వీరంతా మన జాతి సంపదగా అభివర్ణించారు. ఈరోజు సమాజం ఇచ్చిన గుర్తింపు ఆధారంగా ప్రదానం చేస్తున్న ఈ అత్యున్తన అవార్డుల్లో చరిత్రలో కనీవినీ ఎరుగని విధంగా ఈ మూడు సంవత్సరాల్లో సామాజిక న్యాయం వర్ధిల్లిందన్నారు.. ఈ వార్డులు అందుకుంటున్న అందరికీ అభినందనలు తెలిపారు ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్రెడ్డి.గవర్నర్, సీఎం జగన్ చేతుల మీదుగా ఏడు రంగాలకు 27 మంది అవార్డులు అందుకున్నారు. ఇందులో 23 మంది వైఎస్ఆర్ లైఫ్ టైమ్ అచీవ్మెంట్ అవార్డులు అందుకున్నారు. నలుగురు వైఎస్ఆర్ అచీవ్మెంట్ అవార్డులు అందుకున్నారు. వ్యవసాయంలో పంగి వినీత వైఎస్ఆర్ అచీవ్మెంట్ అవార్డు అందుకున్నారు. అదే రంగంలో అనంతపురానికి చెందిన వైవి మల్లారెడ్డి పురస్కారం అందుకున్నారు. ఆర్ట్ అండ్ కల్చర్ రంగంలో శ్రీకాకుళం జిల్లాకు చెందిన రంగస్థల నడుటు యడ్ల గోపాలరావుకు, తప్పెటగుళ్లు కళాకారుడు కోన సన్యాసి, తిరుపతికి చెందిన కంలకారీ ఆర్టిస్టు తలిసెట్టి మోహన్, బాపట్లకు చెందిన హరికథా కళాకారుడు కోట సచ్చిదానంద శాస్త్రికి అవార్డు వరించింది. ఉప్పాడ హ్యాండ్ లూమ్ వీవర్స్ కోఆపరేటివ్ సొసైటీకి పురస్కారం దక్కింది.

**పురస్కారాలు అందుకున్న ఇతరులు**

ఎస్వి రామారావు(కృష్ణా జిల్లా) చిత్రకారుడు, బాల సరస్వతి (నెల్లూరు జిల్లా) ప్లేబ్యాక్ సింగర్, శివాజీ(ప్రకాశం జిల్లా ) జర్నలిస్టు, ఆర్టిస్టు, చింగిచెర్ల కృష్ణారెడ్డి(అనంతపురం జిల్లా) జానపద కళలు, కలీసాహెబీ మహబూబ్, షేక్ మహబూబ్ సుబానీ (ప్రకాశం జిల్లా )నాదస్వరం, ప్రొఫెసర్ బేతవోలు రామబ్రహ్మం(పశ్చిమ గోదావరి) సాహిత్యం, ఖదీర్ బాబు(నెల్లూరు) సాహిత్యం, మహెజబీన్(నెల్లూరు ) సాహిత్యం, నామిని సుబ్రహ్మణ్యం నాయుడు(చిత్తూరు) సాహిత్యం, అట్టాడ అప్పలనాయుడు (శ్రీకాకుళం) సాహిత్యం, పుల్లెల గోపీచంద్(గుంటూరు) స్పోర్ట్స్, కరణం మల్లీశ్వరి(శ్రీకాకుళం) స్పోర్ట్స్, ఇండ్ల రామ సుబ్బారెడ్డి (ఎన్టీఆర్ జిల్లా) వైద్యం, ఈసీ వినయ్కుమార్రెడ్డి(వైయస్సార్ జిల్లా) వైద్యం, గోవిందరాజు చక్రధర్(కృష్ణా) జర్నలిజం, హెచ్ ఆర్కే (కర్నూలు) జర్నలిజం, బెజవాడ విల్సన్(ఎన్టీఆర్) సోషల్ సర్వీస్, శ్యాం మోహన్(అంబేద్కర్ కోనసీమ) సోషల్ సర్వీస్, నిర్మల హృదయ్ భవన్(ఎన్టీఆర్) సోషల్ సర్వీస్, జి. సమరం(ఎన్టీఆర్ ) సోషల్ సర్వీస్.

# అభివృద్ధి జరుగలేదా!

మాటలు చూస్తే ఏమనిపిస్తుంది..? పుసుక్కున కాంగ్రెస్ అధికారంలోకి వస్తే పేదలకు మేలు చేసే పథకాలను తీసేసినా తీసేస్తరు. అయినా తెలంగాణ కాంగ్రెసోళ్లకు చేతగాక పక్క రాష్ట్రం నుంచి డీకే శివకుమార్ అనే నాయకుడిని తెచ్చుకుంటున్నరు. బక్క పలచని కేసీఆర్ను ఓడించనీకి పక్క రాష్ట్రపోడు కావాల్నట. మన రాష్ట్రంలో ఎన్నికలకు డీకే శివకుమార్ ఎందుకు..? రాహుల్గాంధీ ఎందుకు..? ప్రధాని మోదీ ఎందుకు..? అమిత్ షా ఎందుకు..?' అని ప్రశ్నించారు.'నవంబర్ 9న కేసీఆర్ నామినేషన్ వేసిన తర్వాత కామారెడ్డిలో భారీ బహిరంగ సభ జరుగనుంది. ఆ సభను అందరూ కలిసికట్టుగా జయప్రదం చేయాలి. కేసీఆర్ను గెలిపిస్తే సిలిండర్ ధర రూ.500 అయితది. ఇప్పుడు రూ.2000 ఉన్న పెన్షన్ రూ.5000 అయితది. ఈ సంగతి నాకే కాదు మీకు కూడా తెలుసు. కాబట్టి మీరంతా ప్రజల మధ్యకు పోయి కేసీఆర్ గెలుపు కోసం కృషి చేయాలి. స్వాతిముత్యం సినిమాలో ఉద్యోగం కోసం కమల్హాసన్.. సోమయాజులు వెంటపడ్డట్టు మీరంతా ఓట్ల కోసం ప్రజల వెంట పడాలి. కేసీఆర్ను కామారెడ్డిలో భారీ మెజారిటీతో గెలిపించాలి' అని మంత్రి పిలుపునిచ్చారు.'మనిషి పుట్టిన దగ్గరి నుంచి చచ్చిపోయేదాకా ప్రతి ఒక్కరికీ బీఆర్ఎస్ ప్రభుత్వ పథకాలు ఉన్నాయి. హనుమంతుడి గుడిలేని ఊరు ఉంటుందేమోగానీ, కేసీఆర్ పథకం లేని ఇళ్లు లేదు. బీఆర్ఎస్ పార్టీ మూడోసారి అధికారంలోకి రాగానే రాష్ట్రంలోని ప్రతి వ్యక్తికి జీవిత బీమా సౌకర్యం కల్పిస్తం. తెల్ల రేషన్ కార్డుదారులందరికీ అన్నపూర్ణ స్కీమ్ కింద సన్న బియ్యం అందజేస్తం. అర్హురాలైన ప్రతి మహిళకు సౌభాగ్య లక్ష్మి పథకం కింద నెలకు రూ.3000 ఇస్తం' అని మంత్రి కేటీఆర్ చెప్పారు. తెలంగాణ సంక్షేమ పథకాలు కొనసాగాలంటే కాంగ్రెసోనికి, బీజేపోనికి కర్రుకాల్చి వాతపెట్టాలి. కామారెడ్డిలో కేసీఆర్ గెలిస్తే ఇక్కడి భూముల ధరలు భారీగా పెరుగుతయ్. పరిశ్రమలు వస్తయ్. అనేక రకాల వసతులు ఏర్పడుతయ్. కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నదే నియోజకవర్గ అభివృద్ధికి. గంపన్న కోరిక మేరకే ఆయన ఇక్కడికి వస్తున్నరు. బీజేపోడు ఒకడు ఇక్కడి భూములు గుంజుకునేందుకే కేసీఆర్ కామారెడ్డికి వస్తున్నడు అంటున్నడట. అసుంటి బేకార్గాళ్ల మాటలు నమ్మవద్దు. కేసీఆర్ను బంపర్ మెజారిటీతో గెలిపించి అలాంటోళ్లకు బుద్ధి చెప్పాలి. నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలి' అని మంత్రి సూచించారు.

# యువత ఆలోచన విధానం..!



యువత తీరు మార్చుకోకపోతే భవిష్యత్ అంధకారమే.. విద్య వైద్యం ఇంకా కొరవడుతున్న నేటి సమాజంలో యువత డ్రగ్స్ వైపు అలవాటు పడుతున్న సంగతి మనందరికీ తెలుసు. 10 ఏళ్ల నుంచి 25 ఏళ్లలోపు పిల్లలు ఎంతోమంది డ్రగ్స్ కు అలవాటు పడి వీధుల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. అందిన కాడికి దోచుకుని జల్సా లకు అలవాటు పడే యువత దాదాపు 80% ఉండొచ్చు అని ఒక అంచనా. 'జయ భేరి'... కౌంటర్ విత్ కడారి

✍ జయభేరి, హైదరాబాద్ :

**మారుతున్న సమాజంతో పాటు మనము మారాలి కాబట్టి ఎలా పడితే అలా ప్రవర్తించడం కరెక్టు కాదు. రాష్ట్రం సాధించుకున్న ఎనిమిది ఏళ్లలో తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఉమ్మడి రాష్ట్రంలో ఉద్యోగం లేవు మా నీళ్లు దోచుకుంటున్నారు మా నిధులు దోచుకుంటున్నారు అని ఏకకంఠంతో గలమెత్తిన మనమే ఇప్పుడు సొంత రాష్ట్రంలో కూడా అవినీతి అన్యాయం జరిగిందంటూ మళ్లీ నెత్తినోరు కొట్టుకుంటున్నం... ఇలాంటి సందర్భంలో యువత ఆలోచన విధానం ఎటువైపు వెళుతుంది అంటే పెడదారి పడుతుంది అని చెప్పక తప్పదు. చెప్పడానికి బాధాకర విషయమే అయినా మద్యం పానానికి బానిసలుగా మారుతున్నది యువతే అని చెప్పక తప్పదు.**

ఇంకోవైపు యువత ఆండ్రాయిడ్ ఫోన్లను ఎక్కువగా వాడుతూ అసభ్యకరమైన నీలి చిత్రాలకు బానిసలుగా మారిపోతున్నారు. రాత్రి ఒంటిగంట రెండు గంటల వరకు బజార్లు తిరుగుతున్న యువత ఉదయం 11 గంటలకైన అయినా నిద్ర లేవరు. నేటి యువతకు ఆధ్యాత్మిక చింతన కొరవడుతోంది. కేవలం చదువు మార్కులు సర్టిఫికెట్ గ్రేడ్లు అంటూ ఒక తరం యువత పరిగెడుతుంటే మరొకవైపు యువత రాష్ట్రంలో మద్యపాన దుకాణాల ముందు క్యూలు కడుతున్న వైనం మన కళ్ళకు స్పష్టంగా కనిపిస్తుంది.

**ముఖ్యంగా 18 నుంచి 25 ఏళ్లలోపు యువతి యువకుల ఆలోచన విధానం రాకెట్ల దూసుకుపోతున్న ఎక్కడో బానిసలుగా మారే ఆలోచన కాలం వడిలోకి మరణశయ్యపైకి స్వాగతం పలికే దారుల్లో వెళుతున్నారు. యువత ఆలోచనలు డబ్బుకి ప్రాధాన్యం ఇస్తున్న తమ ఆరోగ్యలపై మాత్రం ఎలాంటి చీకు చింత లేదనిపిస్తోంది. వందకి 85, 90 శాతం యువత మద్యపానం ధూమపానం గుక్కాలకు బానిసలుగా మారుతున్నారు. ఒకవైపు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రజారోగ్యంనికి పెద్ద పీట వేస్తున్న అంతే వేగంతో చెడు అలవాట్లుకు అలవాటు పడే దుకాణాలకు తలుపులు బార్లుగా తెలుస్తుంది రాష్ట్ర ప్రభుత్వం. పండగ వచ్చిన పదం వచ్చిన బాధైనా కష్టమైనా సంతోషమైనా ఏది ఏమైనా బాటిల్లు చేతిలో ఉంచాల్సిందే. అంతెందుకు తాజాగా ఓ సినిమాలో సినీ గేయ రచయిత చంద్రబోస్ సీసా సీసా అంటూ సాగే ఒక పాటలో కూడా ఇప్పుడు యువత అదే తోవ పడుతుందనే ఒక సందేశాన్ని ఆ పాటలు ఆయన రాయడం జరిగింది.**

అంటే యువత ఆలోచనలకు సానుకూలంగానే చిత్రాలు వస్తున్నాయి. ఒక సినిమాలే కాదు సోషల్ మీడియాలో అమ్మాయిలు అబ్బాయిలు కలిసి అసభ్యకరంగమైన చేష్టలతో తమ ఇమేజ్ను పెంచుకోవడానికి నాన్న ప్రయత్నాలు చేస్తున్నారు.. ఈ దారి ఎటువైపు వెళుతుంది అనేది వాళ్ళ అస్సలు పట్టించుకోవడం లేదు. క్షణికావేశం క్షణికా సుఖాలకు లోనవుతూ యువత భవిష్యత్ నీరుగారి పోతుంది. మానవా అరణ్యంలో సంచరిస్తున్న మానవజాతి సమస్తమును చూసీ అడవి నీతి కూడా సిగ్గు పడుతుంది... యువత తీరు మార్చుకోకపోతే భవిష్యత్ అంధకారమే.. విద్య వైద్యం ఇంకా కొరవడుతున్న నేటి సమాజంలో యువత డ్రగ్స్ వైపు అలవాటు పడుతున్న సంగతి మనందరికీ తెలుసు. 10 ఏళ్ల నుంచి 25 ఏళ్లలోపు పిల్లలు ఎంతోమంది డ్రగ్స్ కు అలవాటు పడి వీధుల్లో దొంగతనాలకు పాల్పడుతున్నారు. అందిన కాడికి దోచుకుని జల్సా లకు అలవాటు పడే యువత దాదాపు 80% ఉండొచ్చు అని ఒక అంచనా.

**ఇక యువత చదువుకుంటున్న తరుణంలోనే ప్రేమ అనే ఒక వెపన్ కి అంటూ కట్టబడి తమ ప్రాణాలు తామే తీసుకుంటున్నారు. ఆత్మహత్య చేసుకోవడం మహా నేరం. క్షమించరాని విషయం.**

అయినప్పటికీ ప్రేమజంటలు ఆత్మహత్యలకు పాల్పడుతున్నాయి. యువత ముఖ్యంగా తామేది కావాలంటే అది జరగాల్సిందే అన్న ఆలోచనలతో జీవితాలను బుగ్గిపాలు చేసుకుంటున్నాయి. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం యువత ఆలోచనలకు పదును పెడుతూ ఐటీ హబ్ను ఏర్పాటు చేసిన అక్కడ గ్రామీణ జిల్లా మండల స్థాయి యువకులు ఎక్కడ కనిపించట్లేదు. కారణం తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఎన్నో ప్రభుత్వం స్కూల్లు మూతపడ్డాయి. విద్యార్థులు లేక టీచర్ల కొరత కారణాలు ఏవేవైనప్పటికీ రాష్ట్ర ప్రభుత్వం కొన్ని ప్రభుత్వ బడులను మూసివేయించింది. దీంతో గ్రామీణ మండల ప్రాంతాల్లోని యువతి యువకులు పదవ తరగతి వరకు చదువుకొని ఆపై అడవి పనికి అలవాటు పడుతున్నారు.ఇక ఇక్కడి నుంచే మత్తుకు అలవాటు పడి దేశానికి బాగుపడకపోగా సమాజానికి ఉపయోగ కాకపోగా కుటుంబానికి దుఃఖాన్ని మిగిలిస్తున్నారు.

**ఇక ముఖ్యంగా చెప్పాలంటే రాజకీయ నాయకుల చేతిలో ఆట వస్తువులుగా మారుతున్న యువతరాన్ని చూస్తే జాలిస్తోంది. అవసరానికి వాడుకొని వదిలేసే ఆయా రంగు రంగు జెండాల రాజకీయ పార్టీల నేతల తీరును చూసి యువత ఆలోచనల్లో మార్పు రాకపోగా వారికి అభిమానులుగా మారిపోయి ఎంతటి కార్యానికైనా సిద్ధపడుతున్నారు. ఇది రేపటి తరానికి చాలా ప్రమాదకరం.**


యువత అంటే రంగు జెండాలు బీరు సీసాను తాగే సిగరెట్టు తినే గుట్కాను మత్తును అనుభవించే డ్రగ్స్ కానే కాదు. యువత అంటే ఈ దేశానికి బలం. యువత తలుచుకుంటే చరిత్రనే తిరగరాయవచ్చు. యువత ఉద్యమిస్తే తలరాతన తామే సరి చేసుకోవచ్చు. కానీ యువత ఏం చేస్తోంది అని నిజంగా ఆలోచిస్తే యువత ఆలోచనల్లో వికలాంగులుగా మారిపోతున్న నీటి ఆధునిక యువతరానికి ఇది ఒక చెంపపెట్టుగా భావించాలని నా మనవి....



...✍ కౌంటర్ విత్ కడారి శ్రీనివాస్
సీనియర్ జర్నలిస్ట్

# కేసీఆర్ లూటీ చేసిన డబ్బు పేద ప్రజలకు ఇస్తాం

✍ జయభేరి, కల్వకుర్తి :



సీఎం కేసీఆర్ కాళేశ్వరం ప్రాజెక్టు దగ్గరికి వెళ్లి సమీక్షించాలని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. కల్వకుర్తిలో కాంగ్రెస్ విజయ భేరీ సభలో ఆయన మాట్లాడుతూ కాళేశ్వరం ప్రాజెక్టు పిల్లర్లు ఒకదాని తర్వాత ఒకటి కుంగిపోతున్నాయని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు అంచనాలను భారీగా పెంచి, లక్ష కోట్లు దోచుకున్నారన్నారు. ఈ రోజు ఈ ప్రాజెక్టు వద్దకు వెళ్లి సమీక్షించాల్సిన బాధ్యత కేసీఆర్పై ఉందన్నారు. లక్ష కోట్ల రూపాయల ప్రజాధనంతో ప్రాజెక్టును కూడా సరిగా నిర్మించలేకపోయారని అన్నారు. ధరణి పోర్టల్ పేరుతో పేదల భూములను ఈ దొరల ప్రభుత్వం లాక్కుంటోందని ఆరోపించారు. ధరణి వల్ల ఇరవై లక్షల మంది రైతులకు అన్యాయం జరిగిందన్నారు. దీని వల్ల కేవలం ఒక కుటుంబానికి.. ఒక వ్యక్తికి మాత్రమే లాభం జరుగుతోందని, కానీ యావత్ తెలంగాణకు నష్టం జరుగుతోందన్నారు. కేసీఆర్ ఎంత డబ్బు ప్రజల నుంచి లూటీ చేశారో, ఆ ధనాన్ని కాంగ్రెస్ అదే పేద ప్రజలకు ఇస్తుందన్నారు. ఈ ఎన్నికలు కాంగ్రెస్, బీఆర్ఎస్ మధ్య జరుగుతున్నాయన్నారు. కానీ వాస్తవమేమంటే బీఆర్ఎస్, బీజేపీ, మజ్లిస్ ఒక్కటిగా పని చేస్తున్నాయన్నారు. పార్లమెంట్లో ప్రతి బిల్లుకు బీఆర్ఎస్... బీజేపీకి సంపూర్ణ మద్దతు ఇచ్చిందని ఆరోపించారు.

# మరాఠాలు సంయమనంతో వ్యవహరించాలి

✍ జయభేరి, న్యూఢిల్లీ నవంబర్ 1

మరాఠాలు సంయమనంతో వ్యవహరించాలని మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని మహారాష్ట్ర సీఎం ఏక్నాథ్ షిండే స్పష్టం చేశారు. మరాఠా కోటాపై బుధవారం జరిగిన అఖిలపక్ష సమావేశం ముగిసన అనంతరం షిండే ఈ మేరకు ప్రకటించారు. సీఎం అధ్యక్షతన జరిగిన అఖిల పక్ష సమావేశం మరాఠా కోటాకు డిమాండ్ చేస్తూ సామాజిక కార్యకర్త మనోజ్ జరాంగే చేపట్టిన నిరవధిక నిరాహార దీక్షను విరమించాలని ఏకగ్రీవ తీర్మానాన్ని ఆమోదించింది.మరాఠాలకు రిజర్వేషన్లు వర్తింపచేసేందుకు ప్రభుత్వంతో సహకరించాలని జరాంగేకు అఖిలపక్షం విజ్ఞప్తి చేసిందని సీఎం షిండే తెలిపారు. రిజర్వేషన్ల అమలుకు న్యాయపరమైన విధివిధానాలు ఖరారు చేసేందుకు ప్రభుత్వానికి సమయం అవసరమని, ఈ విషయంలో మరాఠాలు సంయమనంతో వ్యవహరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కాగా, అంతకుముందు ఈ అంశంపై డిప్యూటీ సీఎం దేవేంద్ర ఫడ్నవీస్ కీలక వ్యాఖ్యలు చేశారు. మరాఠాలకు రిజర్వేషన్లు కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం సానుకూలంగా ఉందని స్పష్టం చేశారు.మహారాష్ట్రలోని బీడ్లో సోమవారం జరిగిన హింసాత్మక ఘటనలను ఫడ్నవీస్ ఖండించారు. హింసను వ్యాప్తి చేసేందుకు ప్రయత్నించే వారిపై ప్రభుత్వం కఠిన చర్యలు చేపడుతుందని హెచ్చరించారు. మరాఠాలకు రిజర్వేషన్లు ఇచ్చేందుకు ప్రభుత్వం చాలా సానుకూలంగా ఉందని, ఈ దిశగా ఈరోజే కొన్ని నిర్ణయాలు వెలువడతాయని, కానీ కొందరు హింసను వ్యాప్తి చేసేందుకు ప్రయత్నిస్తున్నారని, అలాంటి శక్తులను ఉపేక్షించేంది లేదని ఆయన పేర్కొన్నారు. బీడ్ ఘటనకు సంబంధించి సీసీటీవీ ఫుటేజ్ను పరిశీలిస్తున్నామని చెప్పారు.



ప్రభాత
jayabheridaily.com
# జయభేరి



# బండారికి అండగా మేడ్చల్ న్యాయవాదులు

✍ జయభేరి, కాప్రా :

మేడ్చల్, మల్కాజ్గిరి జిల్లా కోర్టుల న్యాయవాదులు నిర్వహించిన ఆత్మీయ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గం ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి, మల్కాజ్గిరి ఎమ్మెల్యే అభ్యర్థి మర్రి రాజశేఖర్ రెడ్డి ఉప్పల్ నియోజకవర్గ ఎన్నికల ఇంచార్జ్ శ్రీ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్ హాజరై రాష్ట్ర న్యాయవాదుల ఆత్మీయ సమావేశం పోస్టర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి గారు మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో న్యాయ వాదుల పాత్ర చాలా కీలకమైందని, కెసిఆర్ ఏ పిలిపిచ్చినా స్వచ్ఛందంగా ముందుకొచ్చి తెలంగాణ కోసం పోరాడారని తెలిపారు. బిఆర్ఎస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత న్యాయవాదుల సంక్షేమం కోసం కేసీఆర్ 100 కోట్లు కేటాయించారని గుర్తు చేశారు. కేసీఆర్ నాయకత్వంలోనే తెలంగాణ అభివృద్ధిలో అగ్ర






భాగాన నిలుస్తుందని అందుకు న్యాయ వాదులందరూ కలిసి బిఆర్ఎస్ పార్టీకి ఓటేసి కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని బండారి లక్ష్మారెడ్డి కోరారు. న్యాయవాదులకు అన్నివేళలా అండగా నిలిచినటువంటి కేసీఆర్, కారు గుర్తుకు ఓటేసి ఉప్పల్ నియోజకవర్గం నుండి బండారి లక్ష్మారెడ్డిని, మల్కాజ్గిరి నుండి మర్రి రాజశేఖర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించి కేసీఆర్ కు బహుమతిగా ఇస్తాం అంటూ న్యాయ వాదులందరూ తమ సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ సమావేశంలో మాజీ బార్ అధ్యక్షులు యాదగిరిరావు, రవికాంత్, సుధీర్ కుమార్, ఖలీల్ బాయ్, వైస్ ప్రసిడెంట్ కిరీటి రెడ్డి, బార్ స్పోర్ట్స్ అసోసియేషన్ సెక్రెటరీ సునీతా రాజ్, న్యాయవాదులు రవికాంత్, సుధీర్ కుమార్, లక్ష్మీ, నరసయ్య, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.



# మానవత్వానికి మరోపేరు బండారి లక్ష్మారెడ్డి

✍ జయభేరి, ఉప్పల్ :

హబ్సిగూడ డివిజన్, ఉస్మానియా యూనివ్సిటీలో క్యాంప్ నేం.4లో, E1 హాస్టల్ కుక్ గా పనిచేస్తున్న సుధాకర్ ఆరోగ్యరీత్యా మరణించడం జరిగింది. ఆ విషయం తెలుసుకున్న ఉప్పల్ నియోజకవర్గ BRS పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఆదేశాల మేరకు కే.సోమిరెడ్డి, కాలేరు జై నవీన్, కైలాష్ గౌడ్, యాదగిరి, రవీందర్ రెడ్డి, పి.నాగేష్, కాలనీవాసులు కనకరాజు, నరేష్, భూపతి తదితరులు వారింటికి వెళ్లి వారి కుటుంబాన్ని పరామర్శించి, BLR ట్రస్ట్ ద్వారా ఆర్థిక సాయంగా పదివేలు అందజేయడం జరిగింది. గొప్ప మానవతావన్ని చాటుకున్న బండారి లక్ష్మా రెడ్డి కి తమ కుటుంబం ఎల్లవేళలా రుణపడి ఉంటామని తెలిపారు.



# బండారి లక్ష్మారెడ్డి కు ఈఎం ఎస్డి ఉద్యోగులు మద్దతు

✍ జయభేరి, కాప్రా :

చర్లపల్లి డివిజన్ లో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి శ్రీ బండారి లక్ష్మారెడ్డి గారు కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను, ప్రవేశపెట్టిన మేనిఫెస్టోను ఓటర్లకు స్పష్టంగా వివరిస్తూ చేస్తున్న ప్రచారంలో EMSD కంపెనీ ఉద్యోగులు ఘనంగా స్వాగతం పలుకుతూ, కేసీఆర్ కారు గుర్తుకు ఓటేసి ఉప్పల్ నియోజకవర్గం నుండి బండారి లక్ష్మారెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపిస్తామని మద్దతు తెలిపారు. ఈ ప్రచారంలో బొంతు శ్రీదేవి, కొత్త రామారావు, డప్పుగిరి, మహేష్ గౌడ్, భాస్కర్ రెడ్డి, కాసం మహిపాల్ రెడ్డి, బాల్ రెడ్డి, కనకరాజు గౌడ్, నవనీత రెడ్డి, జాన్ రెడ్డి, శ్రీదేవి, రెడ్డి నాయక్, రాంచందర్ తదితరులు పాల్గొన్నారు.





# ఉప్పల్ డివిజన్ లో బిఆర్ఎస్ కారెక్కిన కాంగ్రెస్ కార్యకర్తలు

✍ జయభేరి, కాప్రా :

సైనిక్ పురి క్యాంప్ కార్యాలయంలో ఉప్పల్ డివిజన్, ఇంద్రనగర్ నుండి కంటేస్టెడ్ కార్పొరేటర్ అరటికాయల భాస్కర్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ నుండి 100 మంది కాంగ్రెస్ కార్యకర్తలు బిఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి వారందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి సాదరంగా ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో ఉప్పల్ డివిజన్ ప్రెసిడెంట్ వేముల సంతోష్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ మస్క సుధాకర్, అసూరి మల్లేష్, ఒక్కాస్ శ్రీరామ్, ఒక్కాస్ రాములు, పెద్దులాల్ శివ, చెరుకు శ్రీనివాస్, మస్కా తేజ్, ఆసూరి వినయ్, ఆసూరి సాయి, ఆసూరి శివ, తొక్కటి నవీన్, శివ, నవీన్, జంగయ్య, కిరణ్, దేవరాజు, పెరుముల రవి, వెంకటేశ్వర్లు, వినోద్, చందు తదితరులు పాల్గొన్నారు.



# ఏకగ్రీవ తీర్మానాలతో బిఎల్ఆర్ కి పెరుగుతున్న ఓటర్ల బలం

✍ జయభేరి, ఉప్పల్ :

నాచారం ఓల్డ్ విలేజ్ సీనియర్ సిటిజన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు గడిచిన తొమ్మిదిన్నర సంవత్సరాలలో కేసీఆర్ చేసిన అభివృద్ధిని, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు, ప్రవేశపెట్టిన మేనిఫెస్టో పట్ల వర్షం వ్యక్తం చేస్తూ, కెసిఆర్ నాయకత్వంలోనే తెలంగాణ బాగుపడుతుందని బలంగా నమ్ముతూ, బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో పార్టీలో చేరి, తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి బండారి లక్ష్మారెడ్డిని అత్యంత భారీ మెజారిటీతో గెలిపిస్తామని ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.



# మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయం

## బోడుప్పల్ నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప

✍ జయభేరి, మేడిపల్లి :

మేడ్చల్ గడ్డపై కాంగ్రెస్ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ పార్టీ బోడుప్పల్ నగర యువజన కాంగ్రెస్ అధ్యక్షులు ఆసర్ల బీరప్ప అన్నారు ఆయన మాట్లాడుతూ.. మేడ్చల్ నియోజవర్గ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి తోటకూర వజ్రెష్ యాదవ్ ను గెలిపించాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారం వస్తేనే అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు. బిఆర్ఎస్ అన్ని వర్గాల ప్రజలను మోసం చేసిందన్నారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి చామకూర మల్లారెడ్డి చేసిన అరాచకానికి ప్రజలు రానున్న ఎన్నికల్లో చరమగీతం పడతారని తెలిపారు.



# కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి

✍ జయభేరి, కరీంనగర్:

కరీంనగర్ జిల్లా ఇల్లంతకుంట మండలం సిరిసిడు గ్రామంలో గత సద్దుల బతుకమ్మ డీజే ఆటపాటలచే బతుకమ్మ ఆడుతున్న సందర్భంలో ఆర్ట్ స్ట్రోక్ రావడం చే కోడం భాగ్య అనే మహిళ అక్కడికక్కడే మృతి చెందడం జరిగింది. జాతీయ మాల మానాడు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ జెల్ల ప్రభాకర్, కోడం భాగ్య దశదిన కార్యక్రమం లో పాల్గొని ఆమె ఫోటోకు దండ వేసినివాళులు అర్పించి, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేస్తూ ఆమె ఆత్మకు శాంతి చేకూర్చాలని ఆ భగవంతుని కోరుకుంటూ.. ఈ కార్యక్రమంలో ఎన్ఆర్ఈజీఎస్ ఈసీల రాష్ట్ర అధ్యక్షులుఎలబద్రి లింగయ్య తదితరులు పాల్గొనడం జరిగింది.

# బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బిఎల్ఆర్ భారీ మెజారిటీతో గెలిపిస్తాం

✍ జయభేరి, ఉప్పల్ :



చిలుక నగర్ డివిజన్ కార్పొరేటర్ బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్ ఆధ్వర్యంలో మల్లికార్జున్ నగర్ లో ని వడ్డెర సంఘం అధ్యక్షులు వరుసు లింగయ్య, వారి సంఘం నాయకులు సుమారు 100 మంది వడ్డెర సంఘం నాయకులు బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డికి సంపూర్ణ మద్దతు ప్రకటించి ఏకగ్రీవ తీర్మానం చేశారు. అనంతరం అభ్యర్థి బండారు లక్ష్మారెడ్డి పార్టీ కండువా కప్పి వారికి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించారు. బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కుల మతాలకు అతీతంగా సమానంగా అభివృద్ధి చేస్తున్నదని, చిలుక నగర్ డివిజన్లోని వడ్డారి సంఘం నాయకులకు రాష్ట్ర ప్రభుత్వం ద్వారా వచ్చే అన్ని సంక్షేమ ఫలాలు అందే విధంగా ప్రయత్నం చేస్తానని, వారికి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తానని, వారికి ఎటువంటి సహాయ సహకారాలు కావాలన్నా వారిని ఎప్పుడైనా సంప్రదించవచ్చని అభయం ఇచ్చారు. సత్యనారాయణ శ్రీశైలం ఎండి కాసిం ఓర్సు రవి అలివేలు మహేశ్వరి నర్సింగ్ రావు ఎస్ రాజు నరహరి చారి బాలయ్య రామకృష్ణ సునీత మహేశ్వరి కృష్ణ సుందర్ లక్ష్మమ్మ శివ యాదమ్మ శిరీష అనూష నందిని సుమారు 100 మంది పార్టీలో చేరారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు బన్నాల ప్రవీణ్ ముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పల్లె నర్సింగ్ రావు, ఎదుల కొండల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి కోకొండ జగన్, సుందర్, బింగి శ్రీనివాస్, రామాంజనేయులు, శ్యామ్ బాలు, మొదలగు వారు పాల్గొన్నారు.

# పీర్జాదీగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి

✍ జయభేరి, మేడిపల్లి :

శాసనసభ ఎన్నికలు నిష్పక్షపాతంగా జరిగేలా అధికారులు చర్యలు తీసుకోవాలని పీర్జాదీగూడ నగర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి అధికారులను కోరారు. ఈ మేరకు బుధవారం నాడు పీర్జాదీగూడలోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో మాట్లాడుతూ..ప్రస్తుత ఎన్నికలు పారదర్శకంగా జరగడం లేదని ఎన్నికలలో ఏలాంటి ప్రలోభాలు లేకుండా చూడాలని ఎన్నికల సంఘం ఏలాంటి పక్షపాతం లేకుండా చూడాలని, ఎన్నికల నియమావళిని రూపొందించిందని , కానీ మేడ్చల్ జిల్లా పీర్జాదీగూడ లో మాత్రం బీఆర్ఎస్ పార్టీ నాయకులు నిబంధనలు అడుగడుగునా ఉల్లంఘిస్తూ ఓటర్లను



ప్రలోభాలకు గురి చేస్తున్నారని వాపోయారు. మేడిపల్లి కేంద్రంగా ఉన్న కొన్ని త్రి స్టార్ హోటల్స్ ను బినామిల పేరుతో బుకింగ్ చేసుకోని ఓటర్లను ప్రలోభాలకు గురిచేసేందుకు గాను అడ్డాగా మార్చుకున్నారని అన్నారు. అంతేకాకుండా డివిజన్లలో ఉన్న కొన్ని కాలనీల్లో మందు,విందు ఏర్పాటు చేస్తూ మంత్రి కోడలు ప్రతి రెడ్డితో పాటు, మేయర్, కార్పొరేటర్ అడ్డంగా దొరికారాని అయిన అధికారులు కొందరిపైనే కేసులు నమోదు చేసి అసలు వారిని వదిలివేశారని అన్నారు. ప్రస్తుతం రోజువారీగా కాలనీల వాసులను ప్రలోభాలకు గురి చేయడానికి ఫంక్షన్ల పేరుతో ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. నిజంగా బీఆర్ఎస్ పార్టీ నేతలు ప్రజలకు మంచి చేసి ఉంటే ఎందుకి ప్రలోభాలు అంటు మండిపడ్డారు. ఇప్పటికైన అధికారులు ఇలాంటి వాటిని అరికట్టాలని కోరారు.

# కార్మికులను ఇబ్బంది పెడితే సహించేది లేదు

✍ జయభేరి, మేడ్చల్ :

బీఆర్ టియూ యూనియన్ లో చేరారని మయోర కంపెనీ ప్రైవేట్ లిమిటెడ్ మేనేజ్ మెంట్ వారు కంపెనీ కార్మికులను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని, మేడ్చల్ జిల్లా బీఆర్ టియూ అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆవేధన వ్యక్తం చేశారు. మేడ్చల్ జిల్లా గుండ్లపోచంపల్లి పరిధిలోని మయోర కంపెనీ లో పని చేస్తున్న బీఆర్ టియూ కార్మికులకు ఇబ్బందులకు గురిచేస్తున్నారని, మేడ్చల్ జిల్లా బీఆర్ టియూ అధ్యక్షులు సంబు ప్రభాకర్ ఆద్వర్యంలో కంపెనీ ముందు నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సంబు ప్రభాకర్ మాట్లాడుతూ గత నాలుగు నెలల క్రితం మయోరా కంపెనీలో పనిచేస్తున్న కార్మికులు బీఆర్ టియూ యూనియన్ లో చేరడం జరిగిందని తెలిపారు. కంపెనీ మేనేజర్ వీరభద్రరావు, కంట్రీ హెడ్ జోసఫ్ అజయ్ లు బీఆర్ టియూ లో చేరిన కార్మికులను విధుల పరంగ ఇబ్బందులకు గురిచేస్తున్నారన్నారు. యూనియన్ సభ్యులపై అక్రమంగా భౌతికంగా దాడులు చేయిస్తున్నారని చెప్పారు. స్నేహితులతో మాట్లాడిన మాటలను




దొంగచాటున విని, వానిటి దృష్టిలో పెట్టుకొని కార్మికులపై సస్పెన్షన్ వేటు వేస్తున్నారన్నారు. గత సంవత్సరం 2022 కార్మికులకు రావాల్సిన కేపిఐ బోనస్ మూడు శాలరీలో సంతకం చేయించుకుని రెండు శాలరీలు మాత్రమే ఇచ్చారన్నారు. మేనేజ్మెంట్ తో ఈ విషయమై అడిగితే దిక్కున్న చోట చెప్పుకోమని దురుసుగా సమాదానం చెప్తున్నారన్నారు. ఇకనైనా యాజమాన్యం స్పందించి కార్మికులకు న్యాయం చేయాలని లేదంటే మున్ముందు బీ ఆర్ టి యూ తరపునా కార్మికుల పక్షాన నిలబడి కంపెనీ ముందు ధర్నా చేసేందుకైనా సిద్ధమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో బీ ఆర్ టి యూ జనరల్ సెక్రెటరీ సంతోష్ కుమార్, వైస్ ప్రెసిడెంట్ బాలమల్లేష్, నరసింహ, ఆర్గనైజర్ సెక్రెటరీ బి శ్రీను, జాయింట్ సెక్రెటరీ మధుసూదన్ రెడ్డి, మహేష్, ట్రెజరర్ సిహెచ్ ప్రసాదరావు, మురళి, వెంకటరావు, ధర్మారావు, మహేష్, వీరాంజనేయులు, స్వామి, జాంగిర్, అహ్మద్, వినోద్, హనుమంతు, శ్రావణ్ కుమార్, లక్ష్మణ్, కృష్ణారావు, సింహాచలం, వెంకటరమణ, నాగేశ్వర్, సురేన్, సురేష్, శ్రీకాంత్, వెంకటయ్య, బాలకృష్ణ, వీరాంజనేయులు, రమేష్, మురళి, రాజేందర్, జేజేశ్వర్, నాగార్జున రెడ్డి, జనార్ధన్ రెడ్డి, శ్రీనివాసులు, ప్రసాదరావు, ఎస్ కే బాబా, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# మంత్రి సమక్షంలో బిఆర్ఎస్ లో చేరికలు

✍ జయభేరి, మేడ్చల్ :


రాష్ట్రంలో సీఎం కేసీఆర్ అమలు చేస్తున్న సంక్షేమ పథకాలతో ప్రజల దృష్టి సీఎం కేసీఆర్ వైపు మళ్లిందని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. బుధవారం గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలోని బసురేగడి కి చెందిన కాంగ్రెస్ పార్టీకి చెందిన పలువురు మంత్రి సమక్షంలో బిఆర్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులకు ఉచిత విద్యుత్, రైతుబంధు, రైతుబీమా, ఆడబిడ్డలకు కల్యాణలక్ష్మి, షాదీముబారక్, మిషన్ భగీరథ



ద్వారా ప్రతి ఇంటికీ తాగునీటిని అందిస్తూ దేశంలోనే ఆదర్శవంతమైన పాలనను సీఎం కేసీఆర్ అందిస్తున్నారని పేర్కొన్నారు. సీఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ప్రజలు స్వచ్ఛందంగా బీఆర్ చేరుతున్నట్లు చెప్పారు. దేశ వ్యాప్తంగా సీఎం కేసీఆర్ జాతీయ రాజకీయాల్లో చక్రం తిప్పుతారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ ప్రభాకర్, మాజీ సర్పంచ్ మద్దుల శ్రీనివాస్ రెడ్డి, కౌన్సిలర్ భేరి బాలరాజు, మున్సిపల్ అధ్యక్షుడు సంజీవ్ గౌడ్, నాయకులు సుధాకర్, ఫిలిప్స్, భాస్కర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

ప్రభాత జయభేరి
jayabheridaily.com

# జంప్ జిలానీల తో ఎల్బీనగర్ తికమక




**జయభేరి, హైదరాబాద్ :**

ఎల్బీనగర్ నియోజకవర్గంలో జంపు జిలానిలో ఎంతమంది ఉన్నా కాంగ్రెస్ పార్టీ విజయం దిశగా అడుగులు వేస్తోంది.. నిజానికి ఎల్బీనగర్ నియోజకవర్గం లో కాంగ్రెస్లోకి వలసలు వచ్చిన తిరిగి సొంత గూటిలోకి వెళుతున్న నాయకులను చూస్తే ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు ముక్కున వేలేసుకుంటున్నారు... ఇంతటి అవకాశవాద రాజకీయం ఎక్కడ చూడలేదంటూ బాహటంగానే ఆరోపణలు చేస్తున్నారు.. ఎందుకోసం ఆ నేత కాంగ్రెస్ పార్టీలోకి వచ్చాడు ఎందుకోసం మళ్లీ సొంతగూటికి చేరాడు ఇప్పటికే ప్రజలకు దాదాపు అర్థమయిపోయింది... కాసుల కోసం ఇంతగా రాజకీయాన్ని వాడుకునే నేతలను చూస్తే ప్రజాస్వామ్యం సిగ్గుపడుతుంది అంటూ రాజకీయ విశ్లేషకులు అభిప్రాయపడుతున్నారు.. ఇక ఎల్బీనగర్ నియోజకవర్గంలో సర్వేలు చూసుకున్న జననాడిని విన్న కాంగ్రెస్ పార్టీ విజయం గంట పదంగా చెబుతున్నాయి... ఒకవైపు నామినేషన్ల గడువు దగ్గర పడుతుండడంతో రాజకీయంగా ఎల్బీనగర్లో నాటకీయ పరిణామాలతో రూపుదిద్దుకుంటున్న ఈ నేపథ్యంలో ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రజలు దాదాపు కాంగ్రెస్కి తమ ఓటును వేసే దిశగా కాలమే దారి చూపిస్తోంది అంటూ కాంగ్రెస్ నేతలు అభిప్రాయాన్ని వ్యక్తం చేస్తున్నారు..

నిజానికి ఎల్బీనగర్ నియోజకవర్గంలో ఎక్కువగా వలస వచ్చిన ప్రాంత ప్రజలు ఇక్కడ సెటిలర్స్ గా ఉంటారు. మరి అలాంటి వారు తమ నమ్ముకున్న నాయకునికి అండదండగా ఉంటూ వస్తున్న నేపథ్యంలో తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత తెలంగాణ సెంటిమెంటుతో బి. అర్ స్ ను అధికారంలోకి తీసుకొచ్చారు తెలంగాణ ప్రజలు... ఎల్బీనగర్ నియోజకవర్గం అంటేనే పోరాటానికి ఒక దారి చూపిన నియోజకవర్గం గా చరిత్ర పుటల్లో ఉన్న ఇక్కడ రాజకీయాలు చూస్తే మాత్రం అపహాస్యకంగా మారిపోతున్నాయి... నాయకుల వలసలు తీరుతెన్నిలో గమనిస్తూ ప్రజలు నిషితగా పరిశీలిస్తున్నారు... ఇక సర్వేలైతే పూర్తిగా కాంగ్రెస్కే అధికారాన్ని ప్రజలు కట్టబెడతారు అని తేల్చేస్తున్నాయి... చూద్దాం నవంబర్ 30 వ తారీఖున జరగబోయే ఎలక్షన్లలో ఎల్బీనగర్ గడ్డ కాంగ్రెస్ కి అడ్డంగా మారుతుందా లేకుంటే ప్రజలు మళ్ళీ అధికార పార్టీకే పటం కడతారా అనే విషయం రిజల్ట్ తర్వాత చూడాల్సిందే...

**...కడారి శ్రీనివాస్**
సీనియర్ జర్నలిస్ట్

---



## ఇంటింటికి సంక్షేమం .. కాంగ్రెస్ తోనే సాధ్యం..

**జయభేరి, ఉప్పల్ :**

ఉప్పల్ నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీ ప్రచారం జోరుగా సాగుతోంది. ఉప్పల్ కార్పొరేటర్ రజితా పరమేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో రామంతాపూర్ డివిజన్ ఇందిరానగర్ లో పార్టీ కార్యకర్తలు, అభిమానులు గడపగడపకు తిరుగుతూ విస్తృత ప్రచారం నిర్వహించారు. ఆరు గ్యారంటీల గురించి ప్రజలకు వివరిస్తూ కాంగ్రెస్ అభ్యర్థి పరమేశ్వర్ రెడ్డి గెలిపించాలని కోరారు.



**హౌజింగ్ బోర్డ్ బక్షిగుడ కాలనీలో పరమేశ్వర్ రెడ్డి ప్రచారం... కాంగ్రెస్ కు అండగా ఉండాలని, చెయ్యి గుర్తుకు మద్దతివ్వాలని పరమేశ్వర్ రెడ్డి విజ్ఞప్తి**


**జయభేరి, కాప్రా**



## భారీ మెజారిటీతో గెలిపిస్తాం

**జయభేరి, మేడిపల్లి :**

పీర్జాదిగూడ నగరపాలక సంస్థ పరిధిలో 25వ డివిజన్ కార్పొరేటర్ దొంతిరి హరి శంకర్ రెడ్డి అధ్వర్యంలో 25వ డివిజన్ కాలనీ ల మహిళతో ఏర్పాటు చేసిన సమావేశనికి ముఖ్యఅతిధులు డా. శ్రీమతి ప్రీతి రెడ్డి, మేయర్ జక్క వెంకట్ రెడ్డి విచ్చేసి మంత్రి చామకూర మల్లారెడ్డి గెలుపు కోసం మన ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రభుత్వ పథకాలను BRS పార్టీ చేసిన అభివృద్ధి పథకాలను వివరిస్తూ, ఏకపక్షంగా బిఆర్ఎస్ కారు గుర్తుకు ఓట్ వేసి పెద్దఎత్తున చామకూర మల్లారెడ్డి కి భారీ మెజారిటీతో గెలిపిస్తామని 25వ డివిజన్ క్రాంతి కాలనీ, విహారిక కాలనీ, శ్రీ సాయి నగర్ కాలనీ, సాయి హిల్స్ కాలనీ ల నుండి మహిళలు అధిక సంఖ్యలో సముందుకొచ్చారు.



## ఇంకో 10 సార్లు రండి కాంగ్రెస్ గెలవదు

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 1 :**

రాహూల్ గాంధీ పొర్లు దండాలు పెట్టినా.. పది సార్లు పర్యటించినా.. మీ పార్టీ అధికారంలోకి రాదని మంత్రి శ్రీనివాస్ గౌడ్ అన్నారు. రాహుల్ గాంధీ.. కుటుంబ పరిపాలన అంటారు.. మీకున్న అర్హత ఎంటి? అని ప్రశ్నించారు. మీరు లీడర్ వా.. రీడర్ వా..? అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. తెలంగాణ చరిత్ర తెలుసా.. ఉద్యమంలో చనిపోయిన వారు కాంగ్రెస్ వల్లనే కదా? అని మండిపడ్డారు. బీజేపీ పార్టీ బీఆర్ఎస్ లు ఒక్కటే అంటారు.. గతంలో ఎన్నికలు ఉన్నపుడు.. మీరు అక్కడికి వెళ్లకుండా.. జోడో యాత్ర చేశారని గుర్తు చేశారు. మరి మీరా తొత్తులు.. మేమా.. అని ఆగ్రహం వ్యక్తం చేశారు. పదకొండు సార్లు మీకు అధికారం ఇస్తే.. సాగునీరు.. తాగు నీరు ఇవ్వకుండా.. పోటిరెడ్డిపాడు బొక్క కొట్టి.. అర్డీఎస్ బద్దలు కొట్టి నీళ్ళు దోచుకుపోయారని కీలక వ్యాఖ్యలు చేశారు. ఈ పదేళ్లలో దేశంలోనే అత్యధిక జీడీపీ తెలంగాణది అన్నారు. ఇప్పుడు బీఆర్ఎస్ మహారాష్ట్ర లో విస్తరిస్తుంటే.. మీకు బుగులు పుట్టుకుని.. మాపై మాట్లాడుతున్నారని మండిపడ్డారు. మీ అవసరాల గురించి.. BC లను.. మైనారిటీ లను రెచ్చగొట్టి పబ్బం గడుపుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు.మూడు సార్లు ఎమ్మెల్యే గా ఐన ఎర్ర శేఖర్ కు టిక్కెట్ జడ్చర్లలో ఇవ్వకుండా.. ఇతరులకు ఇవ్వడంతోనే BC లపై మీ కపట ప్రేమ జనం తెలుసుకున్నారని అన్నారు. మీరెన్ని రోడ్ షోలు చేసినా.. డ్రామాలు చేసినా జనం నమ్మరు.. KCR ను KTR లను తిట్టి పెద్ద నాయకుల అవుతారనుకుంటున్నారా? ప్రశ్నించారు. మీరు ఎన్ని గెలుస్తారు.. ఎన్నింట్లో డిపాజిట్ వస్తదో చూద్దాం అంటూ సవాల్ విసిరారు. మా పార్టీలో చెల్లని వాళ్లకు టిక్కెట్లు ఇచ్చారన్నారు. మా నాయకుడు గల్లీలో ఉంటాడు.. మీ నాయకుడు డిల్లీ లో ఉంటాడని వ్యంగాస్త్రం వేశారు. మీ పార్టీలో డజను మంది సీఎంలు ఉంటారుని, పగటి కలలు కంటున్న కాంగ్రెస్ నాయకులను ప్రజలు బొంద పెడతారని సంచలన వ్యాఖ్యలు చేశారు. మీ మోసాల నుంచి బయట పడి.. ఎంతోమంది నాయకుల మా పార్టీ లోకి వస్తున్నారని అన్నారు. రాహూల్ గాంధీ పొర్లు దండాలు పెట్టినా.. పది సార్లు పర్యటించినా.. మీ పార్టీ అధికారంలోకి రాదని అన్నారు.మరో వైపు మాజీ ఎమ్మెల్యే ఎర్ర శేఖర్ మాట్లాడుతూ.. బడుగు బల హీనర్గాలను కాంగ్రెస్ పార్టీ నమ్మించి మోసం చేసిందన్నారు. జడ్చర్ల.. మహబూబ్ నగర్.. దేవరకద్రల్లో కాంగ్రెస్ చేసిన మోసానికి గుణపాఠం చెప్పాలని బీఆర్ఎస్ లో చేరానని తెలిపారు. రేవంత్ రెడ్డి.. కోమటిరెడ్డి లు ఇపుడు టిక్కెట్ లు అమ్ముకున్నారు.. భవిష్యత్ లో రాష్ట్రాన్ని అమ్మేస్తారని తెలిపారు. పాలమూరు జిల్లాలో ముదిరాజ్ లు అందరూ బీఆర్ఎస్ కు అండగా ఉండాలన్నారు.

## బాపట్ల పాత్ర చిరస్మరణీయం

**జయభేరి, బాపట్ల :**

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అవతరణలో బాపట్ల అద్వితీయమైన పాత్రను పోషించింది. ఆంధ్రోద్యమానికి బాపట్లలోనే బీజం పడింది. బాపట్లలోజరిగిన ప్రధమాంధ్ర మహాసభ తెలుగువారిని ఐక్యం చేసింది. నాలుగు దశాబ్దాల ఆంధ్రోద్యమానికి నాంది పలికింది. భాషా ప్రయుక్త రాష్ట్ర వాదనకు అంకురార్పణ చేసింది. బాపట్లకుచెందిన కవులు రాయప్రోలు సుబ్బారావు, తుమ్మల సీతారామ మూర్తి తమ రచనల ద్వారా ప్రజలలో ఆంధ్రాభిమానాన్ని పెంపొందించారు. తెలుగుజాతి గొప్పదనాన్ని వివరించి,వారిని జాగృతంచేశారు .బాపట్ల ప్రాంతానికి చెందిన స్వామి సీతారాం 1951 లోనే 35 రోజులు పాటు ఆమరణ దీక్ష చేశారు. ఈ సందర్భంగా ఆంధ్ర నాయకులు చేసిన త్యాగాలను స్మరించుకోవాలి. ఆంధ్రప్రదేశ్ అవతరణ దినోత్సవ సందర్భంగా బుధవారం ఫోరం ఫర్ బెటర్ బాపట్ల ఆధ్వర్యంలో టౌన్ హాల్లో జరిగిన వేడుకల్లో డాక్టర్ నాగసూరి వేణుగోపాల్



రచించిన అమరజీవి జీవిత కథ 'పుస్తకాన్ని ఆవిష్కరించారు. తెలుగు తల్లి విగ్రహానికి పూలమాలలు వేసి, తెలుగు తల్లి గీతాలా పన చేశారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ కళాశాల ఏడి డాక్టర్ వి శ్రీనివాసరావు, ప్రభుత్వ మహిళ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కె మాల్యాద్రి, ఫోరమ్ కార్యదర్శి డాక్టర్ పి సి సాయిబాబు, రెడ్క్రాస్ కార్యదర్శి బి.ఎస్ నారాయణ భట్టు, జిల్లా రైస్ మిల్లర్స్ సంఘ అధ్యక్షుడు బి వి రత్నగుప్త, డాక్టర్ కే.విజయకుమార్, సిహెచ్. వెంకటేశ్వర రెడ్డి, మల్లికార్జున, వ్యవసాయ కళాశాల అధ్యాపకులు లాల్ అహ్మద్, న్యూస్ పేపర్ క్లబ్ సభ్యులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## షాది ఖానా అభివృద్ధికి కోన చేయూత

### షాది ఖానా బాధ్యతలు అంజుమన్ కమిటీకి అప్పగింత

**జయభేరి, బాపట్ల :**

బాపట్ల పట్టణంలోని మార్కెట్ వద్ద గల ముస్లిం సాది ఖానా జరిగిన కార్యక్రమంలో బాపట్ల శాసనసభ్యులు కోన రఘుపతి మాట్లాడుతూ బాపట్ల పట్టణంలోని ముస్లిం షాదీ ఖానా బాధ్యతలు అంజుమన్ ఏ ఇస్లామియాకు అప్పగించడం జరిగిందని అన్నారు. గత ఎన్నో సంవత్సరాలుగా ముస్లిం సాధికానా కార్యనిర్వహణలో లేనందున దాని ఆధునీకరణ చేయుటకు ప్రభుత్వం నుంచి ఆర్థిక కల్పిస్తానన్నారు. అదే విధంగా రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి ద్వారా ప్రభుత్వం నుండి 25 లక్షల రూపాయలు వచ్చే విధంగా చర్యలు తీసుకుంటానన్నారు. మున్సిపాలిటీ జనరల్ ఫండ్ ద్వారా మరో 20 లక్షల రూపాయలు వచ్చే విధంగా చర్యలు చేపడతానన్నారు. సాధికాన ఆధుని కరణ నిమిత్తం తన వంతుగా 5 లక్షల రూపాయలు విరాళం ఇస్తానని హామీ ఇచ్చారు. ఈనాటి నుండి బాపట్ల



ముస్లిం సాదికన పూర్తి బాధ్యతలు అంజుమాన్ కమిటీకి అప్పగించడం జరిగిందన్నారు. ప్రభుత్వ, అంజుమన్ నిధులతో పాటు పట్టణంలోని ముస్లిం సోదరులు షాదీ ఖానా అభివృద్ధికి సహకరించాలన్నారు. ప్రస్తుతానికి రెండు నెలల లోపు షాది ఖానా ను ముస్లిం ప్రజలకు అందుబాటులో వచ్చే విధంగా అంజుమన్ కమిటీ చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ భాను ప్రతాప్, వైసీపీ పట్టణ అధ్యక్షులు కాగిత సుధీర్, అంజుమన్ కమిటీ అధ్యక్షులు షేక్ జిలాని, పెద్ద మసీదు ప్రెసిడెంట్ రహీమ్ జానీ, న్యాయవాది జమురుద్ భాష, సయ్యద్ పి ర్, ముస్లిం సోదరులు, అంజుమన్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీకి రామ్మోహన్ గౌడ్ రాజీనామా.. బిఆర్ఎస్ లో చేరిక

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 1 :**

హైదరాబాద్లో కాంగ్రెస్ పార్టీకి భారీ షాక్ తగిలింది. ఎల్బీనగర్ కాంగ్రెస్ నాయకుడు ముద్దగోని రామ్మోహన్ గౌడ్ ఆ పార్టీకి రాజీనామా చేశారు. తిరిగి గులాబీ గూటికి చేరుకున్నారు. కొద్దిరోజుల క్రితం వరకు రామ్మోహన్ గౌడ్ బీఆర్ఎస్లోనే ఉండేవారు. అయితే ఆయనకు టికెట్ దక్కకపోవడంతో కాంగ్రెస్ పార్టీలో చేరారు. కానీ, కాంగ్రెస్ పార్టీ కూడా ఆయనకు టికెట్ ఇవ్వకపోవడంతో తిరిగి సొంత గూటికి చేరుకున్నారు. రామ్మోహన్ గౌడ్, ఆయన భార్య, కార్పొరేటర్ లక్ష్మీప్రసన్నలకు గులాబీ కండువా కప్పి మంత్రి హరీష్ రావు పార్టీలోకి ఆహ్వానించారు. రామ్మోహన్ గౌడ్తో పాటు ఆయన అనుచరులు కూడా పార్టీలో చేరారు.ఈ సందర్భంగా మంత్రి హరీశ్ రావు మాట్లాడారు. 'రామ్మోహన్ గౌడ్ ఉద్యమకారుడు. మాతో కలిసి పని చేశాడు. సహచరుడిని కాపాడుకోవాలని ఇక్కడకు వచ్చాను. కష్టకాలంలో పార్టీ కోసం పని చేశాడు. ముక్కుసూటితత్వం ఉన్న మనిషి. రెండు సార్లు టికెట్ ఇచ్చాం, కానీ స్వల్ప మెజార్టీతో ఓడిపోయారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగురవేసేందుకు తోడ్పాటు అందించారు. 11 మంది కార్పొరేటర్లను ఆయనే గెలిపించారు. కాంగ్రెస్ పార్టీలోకి వెళ్లి టికెట్ ఆశించి భంగపడ్డారు. రామ్మోహన్ గౌడ్కు బీఆర్ఎస్ పార్టీ తగిన ప్రాధాన్యమిస్తుంది. ఆయన వెంట వచ్చే కార్యకర్తలకు తగిన అవకాశాలు ఉంటాయి. పార్టీ ప్రతినిధిగా నేను ఇక్కడికి వచ్చాను. అందుకు నేనే బాధ్యత తీసుకుంటాను. మన ఇంటి సమస్య మనం పరిష్కరించుకుందాం. కాంగ్రెస్ గెలిచేది లేదు. డబ్బాలో రాళ్ళు వేసి కొడుతున్నారు. అన్ని సర్వేలు బీఆర్ఎస్ గెలుపు ఖాయం అంటున్నాయి. హైకమాండ్ ఢిల్లీలో ఉండే పార్టీ కావాలా, గల్లీలో ప్రజల మధ్య ఉండే పార్టీ కావాలా ప్రజలు ఆలోచిస్తున్నారు' అని మంత్రి అన్నారు.



## కాంగ్రెస్ గూటికి వివేక్

**జయభేరి, హైదరాబాద్, నవంబర్ 1 :**

అసెంబ్లీ ఎన్నికల వేళ తెలంగాణ బీజేపీకి పెద్ద షాక్ తగిలింది. ఆ పార్టీకి వివేక్ వెంకటస్వామి రాజీనామా చేశారు. ఆయనతోపాటు కుమారుడు వంశీ కూడా రాజీనామా చేశారు. ఇద్దరూ కలిసి కాంగ్రెస్ పార్టీలో చేరారు. కాంగ్రెస్ పార్టీ ఖర్గేతో ఫోన్లో మంతనాలు జరిపిన వివేక్.. రాహుల్ సమక్షంలో పార్టీలో చేరారు. నోవాటెల్ హోటల్లో బస చేసిన రాహుల్ గాంధీని కలుసుకున్నారు. ఆయనతోపాటు తెలంగాణ పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కూడా ఈ సమావేశంలో పాల్గొన్నారు. కాంగ్రెస్లో చేరిన అనంతరం మీడియాతో మాట్లాడిన వివేక్.. తెలంగాణ రాక్షస పాలన అంతమొందించేందుకే కాంగ్రెస్ పార్టీలో చేరినట్టు ప్రకటించారు. తెలంగామ ప్రజల ఆకాంక్షల మేరకు సోనియా తెలంగాణ ఇచ్చారని కానీ అవేవి నెరవేరలేదని అభిప్రాయపడ్డారు. కాంగ్రెస్ విజయం కోసం మాత్రమే కాంగ్రెస్ పార్టీలోకి వచ్చానని తనకు టికెట్ ముఖ్యం కాదన్నారు. కేంద్ర మాజీమంత్రి జి.వెంకటస్వామి రాజకీయ వారసుడిగా రాజకీయాల్లో వచ్చిన వివేక... 2009లో పెద్దపల్లి ఎంపీగా గెలిచారు. 2014లో కాంగ్రెస్ తరపున పోటీచేసి ఓడిపోయాక బీఆర్ఎస్లో చేరి ప్రభుత్వ సలహాదారుగా పని చేశారు. 2018 ఎన్నికల్లో ఎమ్మెల్యే అభ్యర్థుల ఓటమి కోసం ప్రయత్నించారన్న విమర్శలతో పార్టీ ఆయన్ని పక్కనబెట్టింది. బీఆర్ఎస్లో ప్రాధాన్యత లేదని వివేక్ బీజేపీలో చేరారు. అయితే, ఐదేళ్లుగా బీజేపీలో ఉన్నా సరైన ప్రాధాన్యం దక్కలేదన్న ఆవేదనతో తిరిగి... కాంగ్రెస్కు దగ్గరయ్యేందుకు ఎప్పటి నుంచో ప్రయత్నాలు చేస్తున్నారు వివేక్. ఇన్నాళ్లకు వివేక్ వెంకటస్వామి కాంగ్రెస్లో చేరేందుకు మార్గం సుగమం అయింది. వివేక్ చేరికతో పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో పార్టీ బలోపేతం అవుతుందని, ఎమ్మెల్యే అభ్యర్థుల గెలుపునకు ఆయన సహకరిస్తారని కాంగ్రెస్ పార్టీ భావిస్తోంది.

## బీజేపికి రాకేశ్ రెడ్డి రాజీనామా

**జయభేరి, వరంగల్ :**

బీజేపీకి రాజీనామా చేస్తున్నట్టు పార్టీ అసంతృప్త నేత ఏనుగుల రాకేశ్ రెడ్డి ప్రకటించారు. వరంగల్ వెస్ట్ టికెట్ రాకపోవడంతో అయన భావోద్వేగానికి గురై, కంటతడి పెట్టారు. తన కార్యకర్తలతో కలిసి రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. పొమ్మన లేక పొగ పెట్టారని ఆవేదన వ్యక్తం చేసారు. టికెట్ ఇవ్వకపోగా కనీసం పలకరించడం లేదని అన్నారు.




# విక్టరీ వెంకటేష్ లాంచ్ చేసిన

## '#90's' ఏ మిడిల్ క్లాస్ బయోపిక్ టీజర్

హీరో శివాజీ, వాసుకి ఆనంద్ సాయి ప్రధాన పాత్రలలో ఆదిత్య హాసన్ దర్శకత్వంలో రూపొందిన వెబ్ సిరిస్ '#90's'. 'ఏ మిడిల్ క్లాస్ బయోపిక్' అనేది ట్యాగ్ లైన్. ప్రతి మధ్యతరగతి కుటుంబాన్ని ప్రతిబింబించే ఈ వెబ్ సిరిస్ ని ఎంఎన్ఓపీ ప్రొడక్షన్స్ బ్యానర్ పై రాజశేఖర్ మేడారం నిర్మిస్తున్నారు. నవీన్ మేడారం సమర్పిస్తున్నారు. హీరో విక్టరీ వెంకటేష్ '#90's' టీజర్ ని ఈ రోజు లాంచ్ చేశారు.

90's జ్ఞాపకాల్ని గుర్తు చేస్తూ టీవీలో 'మనోరంజని' కార్యక్రమాన్ని చూపిస్తూ టీజర్ ప్రారంభమైయింది. దాదాపు రెండు నిమిషాల నిడివి గల టీజర్ ఆద్యంతం నవ్వులు పూయించింది. శివాజీ ఓ మిడిల్ క్లాస్ ఫాదర్, స్కూల్ టీచర్. అతని భార్య పాత్రలో వాసుకి నటించారు. వీరి ముగ్గురు పిల్లలు. ఈ కుటుంబం చుట్టూ అల్లుకున్న సన్నివేశాలు అలనాటి అందమైన జ్ఞాపకాలతో పాటు మధ్యతరగతి కుటుంబాల అనందాలు, సరదాలు, సంఘర్షణలని ఎంతో అందంగా మనసుని హత్తుకునేలా చూపించాయి. శివాజీ, వాసుకి తమదైన నటనతో ఆకట్టుకున్నారు. పిల్లలు నటించిన నటులు కూడా చాలా హుషారుగా చక్కని నటన కనబరిచారు. దర్శకుడు ఆదిత్య హాసన్ అందరికీ కనెక్ట్ అయ్యే కాన్సెప్ట్ ని తీసుకొని చాలా అద్భుతంగా ప్రజెంట్ చేశారని టీజర్ చూస్తే అర్ధమౌతుంది. వెబ్ సిరీస్ ప్రొడక్షన్స్ వాల్యూస్ టాప్ క్లాస్ లో వున్నాయి. విరాట పర్వం ఫేం సురేష్ బొబ్బిలి అందించిన నేపథ్య సంగీతం ప్లజంట్ గా వుంది. అజీమ్ మహ్మద్ ఫోటోగ్రఫీ చాలా లైవ్లీగా వుంది. పలు సక్సెస్ ఫుల్ చిత్రాలకు పని చేసిన గాంధీ నడికుడికర్ ఆర్ట్ డైరెక్టర్ పని చేస్తున్నారు. ఆర్ట్ వర్క్ బ్రిలియంట్ గా వుంది. ఈ వెబ్ సిరీస్ కి ఎడిటర్ శ్రీధర్.#90's ఈ సంక్రాంతికి ఈటీవీ విన్ యాప్ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానుంది. నటీనటులు: శివాజీ, వాసుకి ఆనంద్ సాయి, మౌళి, వాసంతిక, రోహన్, స్నేహల్ తదితరులు



# అదే నేను వాళ్లకు వేసే శిక్ష

'ముప్పైఏళ్లు దాటాకా నాలో పరిపక్వత పెరిగింది. అందుకే ప్రశాంతంగా ఉండగలుగుతున్నాను' అంటున్నది అందాలభామ శ్రుతిహాసన్. ఇటీవల ఓ ఇంటర్వ్యూలో తన జీవితంలో వచ్చిన మార్పుల విషయంపై స్పందించింది శ్రుతి. 'నేనిప్పుడు చాలా హాయిగా ప్రశాంతంగా ఉన్నాను. మనసు బాగుంటే మనిషి ఆటోమేటిగ్గా ప్రశాంతంగా ఉంటాడు. కొన్నాళ్లక్రితం వరకూ నా పెళ్లి విషయంలో లెక్కకుమించిన వెటకారాలను ఎదుర్కొన్నాను. నాకు ముప్పైఏళ్లు దాటాయని నాకే గుర్తుచేసేవారు. నాకంటే నా పెళ్లి గురించి వీళ్లకే బాధ ఎక్కువ. అసలు ముప్పైఏళ్లు దాటినా పెళ్లి చేసుకోకపోవడం నేరమా? దానివల్ల దేశం ఆర్థిక వ్యవస్థ దెబ్బతింటుందా? ఈ వ్యవహారంపై ఇదివరకూ చాలా ఒత్తిడికి లోనయ్యేదాన్ని. ఇప్పుడైతే నాకు ఆ బాధలేదు. హాయిగా జీవితాన్ని ఆస్వాదిస్తున్నాను. కారణం.. వాళ్లను పట్టించుకోవడం మానేశాను. నన్ను బాధపెట్టి ఆనందించాలనుకునేవాళ్లకు ఇదే నేను వేసే శిక్ష. ఇంతకు మించిన శిక్ష మరొకటి ఉండదు' అంటూ చెప్పుకొచ్చింది శ్రుతిహాసన్.



# 'టైగర్ 3' అడ్వాన్స్

యశ్ రాజ్ ఫిల్మ్స్ తమ లేటెస్ట్ చిత్రం 'టైగర్ 3' దీపావళి పండుగ సీజన్లో సందడి చేయడానికి రెడీగా ఉంది. వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్ నుంచి రాబోతోన్న ఈ చిత్రంలో సల్మాన్ ఖాన్ కత్రినా కైఫ్ జంటగా నటించారు. దీపావళి సందర్భంగా నవంబర్ 12 అంటే ఆదివారం నాడు 'టైగర్ 3'సినిమాని రిలీజ్ చేయబోతోన్నారు. నవంబర్ 12న ఉదయం ఏడు గంటలకు మొదటి షో పడిపోనుందని మేకర్లు అధికారికంగా ప్రకటించారు. నవంబర్ 5 నుంచి ఇండియాలో బుకింగ్స్ ఓపెన్ కానున్నాయని నిర్మాతలు ప్రకటించారు. స్పాయిలర్స్ను కట్టడి చేసేందుకు ఏడు గంటలకు షోను వేయమని అభిమానుల నుంచి ఒత్తిడి రావడంతో నిర్మాతలు, ఎగ్జిబిటర్లు, డిస్ట్రిబ్యూటర్లంతా కలిసి ఈ నిర్ణయం తీసుకున్నారు. ఏక్ థా టైగర్, టైగర్ హై జిందా, వార్, పఠాన్ వంటి బ్లాక్ బస్టర్ల తరువాత వైఆర్ఎఫ్ స్పై యూనివర్స్లో భాగంగా రాబోతోన్న ఐదో చిత్రమే ఈ టైగర్ 3. ఈ చిత్రాన్ని మనీష్ శర్మ తెరకెక్కించాడు. మల్టీప్లెక్సుల్లోని అన్ని ఫార్మాట్లలో ఈ చిత్రం రానుంది. 2డీ, ఐమాక్స్ 2డీ, 4డీఎక్స్ 2డీ, పీవీఆర్ ఎక్స్ఎల్, డీబాక్స్, ఐసీఈ, 4డీఈ మోషన్ ఇలా అన్ని ఫార్మాట్లలో రానుంది. వైఆర్ఎఫ్ యూనివర్స్లో భాగంగా రాబోతోన్న ఈ చిత్రాన్ని భారీ ఎత్తున అన్ని భాషల్లో రిలీజ్ చేయబోతోన్నారు.

# పంజా వైష్ణవ్ తేజ్, శ్రీలీల

## నవంబర్ 24న ప్రపంచవ్యాప్తంగా భారీస్థాయిలో విడుదల

మెగా హీరో పంజా వైష్ణవ్ తేజ్, యువ సంచలనం శ్రీలీల జంటగా నటిస్తున్న యాక్షన్ ఎంటర్టైనర్ 'ఆదికేశవ'. సితార ఎంటర్టైన్మెంట్స్, ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ పతాకాలపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'మ్యాడ్' వంటి బ్లాక్ బస్టర్ తర్వాత సితార సంస్థ నుంచి వస్తున్న చిత్రమిది. శ్రీకర స్టూడియోస్ ఈ చిత్రాన్ని సమర్పిస్తోంది. శ్రీకాంత్ ఎన్ రెడ్డి ఈ సినిమాతో దర్శకుడిగా పరిచయం అవుతున్నారు. ఇప్పటికే విడుదలైన గ్లింప్స్ ఆకట్టుకొని, ఈ చిత్రంపై భారీ అంచనాలు ఏర్పడేలా చేసింది. అలాగే జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్న ఈ సినిమా నుంచి 'సిత్తరాల సిత్రావతి', 'హే బుజ్జి బంగారం', 'లీలమ్మో' విడుదలై విశేష ఆదరణ పొందాయి. త్వరలోనే ఈ చిత్రం ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి తో కలిసి ప్రెస్ మీట్ నిర్వహించిన నిర్మాత ఎస్. నాగవంశీ కొత్త విడుదల తేదీని ప్రకటించారు. ప్రస్తుతం క్రికెట్ వరల్డ్ కప్ జరుగుతోంది. ఈ వరల్డ్ కప్ లో భారత్ వరుస విజయాలతో దూసుకుపోతోంది. భారత్ విజేతగా నిలుస్తుందనే అంచనాలున్నాయి. ఈ వరల్డ్ కప్ ప్రభావం సినిమాలపై పడుతుంది. ముఖ్యంగా భారత్ మ్యాచ్ లు ఉన్న సమయంలో థియేటర్ల దగ్గర సందడి వాతావరణం కనిపించడంలేదు. అందుకే నవంబర్ 10వ తేదీన విడుదల కావాల్సిన 'ఆదికేశవ'ను నవంబర్ 24వ తేదీకి వాయిదా వేయాలని నిర్ణయించుకున్నట్లు నిర్మాత నాగవంశీ తెలిపారు. నిర్మాత నాగవంశీ మాట్లాడుతూ, "ఈ వరల్డ్ కప్ ఫీవర్ చూస్తున్నారు కదా.. ఇండియా మ్యాచ్ ఉన్నప్పుడు సినిమాల వసూళ్ళపై ప్రభావం పడటం మేం గమనించాం. పైగా ఇప్పుడు సెమీ ఫైనల్స్ వస్తున్నాయి. ఇండియా ఫైనల్ కి వెళ్ళి, వరల్డ్ కప్ గెలుస్తుందనే అంచనాలు అందరిలో ఉన్నాయి. అందుకే ఈ సమయంలో విడుదల చేయడం కరెక్ట్ కాదని చిత్ర బృందం, డిస్ట్రిబ్యూటర్స్ అందరితో చర్చించి నవంబర్ 24న విడుదల చేయాలని నిర్ణయించాం. సినిమా మీద చాలా నమ్మకంగా ఉన్నాం. ఈ సినిమా ఖచ్చితంగా అందరినీ అలరిస్తుంది" అన్నారు. చిత్ర దర్శకుడు శ్రీకాంత్ ఎన్ రెడ్డి కూడా ఈ చిత్రంపై ఎంతో నమ్మకాన్ని వ్యక్తం చేశారు. కుటుంబ ప్రేక్షకులతో పాటు యూత్, మాస్ ఆడియన్స్ని కూడా ఈ సినిమా అలరిస్తుందని అన్నారు. 'ఉప్పెన' వంటి బ్లాక్బస్టర్తో అరంగేట్రం చేసిన పంజా వైష్ణవ్ తేజ్.. విభిన్న సినిమాలు, పాత్రలతో వైవిధ్యాన్ని చూపిస్తున్నారు. ఇప్పుడు 'ఆదికేశవ' అనే మాస్ యాక్షన్ సినిమాతో రాబోతున్నారు. జాతీయ అవార్డు గ్రహీత, మలయాళ నటుడు జోజు జార్జ్, అపర్ణా దాస్ ఈ సినిమాతో తెలుగు సినీ రంగ ప్రవేశం చేస్తున్నారు. నవీన్ నూలి ఈ చిత్రానికి ఎడిటర్ గా వ్యవహరిస్తున్నారు. సినిమాకి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలో వెల్లడించనున్నారు.



Printed and Published & Owned by MOTHE RAGHU THIRUPATHI REDDY, Printed at DOLPHIN GRAPHICS, #24-88/1, L.N. Colony, IDA Uppal, Hyderabad, Medchal-Malkajgiri, telangana-500039.
Publishedat # 2-20-2/71/C, Ganesh Nagar, Uppal, Hydrebad, Medchal-Malkajgiri-500039. Editor: M. R. Thirupathi Reddy. Cell: 9391 544 889 RNI No: TELTEL12264. email: jayabherinews@gmail.com, www.jayabheridaily.com